
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట
మంగళవారం 02, సెప్టెంబర్ 2025 పేజీలు - 8

# గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

*నల్గొండ జిల్లా బ్యూరో*

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 54 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.







# భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రహదారులకు అంచనాలు రూపొందించి సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ జిల్లా బ్యూరో*

ఇటీవల కురిసిన భారీ వర్షాలు వల్ల దెబ్బ తిన్న రహదారులకు సంబంధించి అంచనాలు రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి భారీ వర్షాలు, వరద నష్టాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల భారీ వర్షాలకు ఆర్ అండ్ బి రహదారులు మాత్రం దెబ్బతినడం జరిగిందని, అందువల్ల నష్టం అంచనా వివరాలను వెంటనే తయారుచేసి సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల జరిగిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని కలెక్టర్‌లను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖలకి చెందిన రోడ్లు తెగిపోవటం, లోలెవల్ కాజ్‌వేలు, కల్వర్ట్‌ల డ్యామేజ్, ఇరిగేషన్‌కి సంబంధించి మైనర్, మేజర్ ప్రాజేక్ట్‌లకి, చెరువు కట్టలకి చేయాల్సిన మరమ్మత్తులు సంబందించిన వాటి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరదల వల్ల పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్లు, అగ్రికల్చర్, విద్యుత్ మిషన్ భగీరథ, ఇరిగేషన్ తదితర శాఖలకి సంబందించిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పంచాయతీ రాజ్ గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, సిఎస్ రామకృష్ణారావు, సీనియర్ ఐ ఏ ఎస్ అధికారులు, ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో పలు సూచనలు చేశారు. జిల్లా నుండి ఎస్పి శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక, ఆర్డీవోలు, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

### బడే బాయ్ చోటే బాయ్‌ల రహస్య ఒప్పందాలను

# ప్రజా క్షేత్రంలో ప్రజలే బుద్ధి చెబుతారు

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ ః తెలంగాణ కొరకు పోరాటం చేసి, రైతుల కొరకు పాటుబడిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై రహస్య ఒప్పందాలతో కుట్ర పన్ని కాళేశ్వరం ప్రాజెక్టు కేసుని సిబిఐకి అప్పజెప్పిన బడే బాయ్ చోటే బాయ్ పార్టీలకు ప్రజా క్షేత్రంలో ప్రజలే బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై బిజెపి కాంగ్రెస్ పార్టీలు పన్నిన కుట్రపూరితమైన రహస్య ఒప్పందాలకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఒకానొక సమయంలో సిబిఐ మొత్తం బిజెపి అనుకూలమైనదని రాహుల్ గాంధీ సోనియా గాంధీ ప్రియాంక గాంధీ మాట్లాడారని అటువంటి బిజెపి డైరెక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు కేసుని సిబిఐకి అప్పజెప్పడం అనేది మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై బిజెపి కాంగ్రెస్ పార్టీలు కలిసి చేసిన కుట్రలో భాగమేనని అన్నారు. రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు దొంగ కాబట్టి ఎట్టి పరిస్థితులలో నన్ను జైలుకు పంపించిన కెసిఆర్‌ను కూడా జైలుకు పంపియాలని కుట్రపూరితమైన రాజకీయ కక్షలో భాగమే అతనిది అని అన్నారు. ప్రజలు గమనించాల్సిన విషయమేమంటే రైతుల కోసం పనిచేసిన కెసిఆర్ పట్ల తెలంగాణ ద్రోహి తెలంగాణ ఉద్యమకారులతో కలిసి లేని సమైక్యాంధ్ర వాళ్ల పక్కన చేరి ముఖ్యమంత్రి అయిన రేవంత్‌రెడ్డి ప్రజల కొరకు చేసిందేమి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, జాజిరెడ్డిగూడెం మండల పార్టీ అధ్యక్షులు సోమేష్‌గౌడ్, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, మద్దిరాల మండల పార్టీ అధ్యక్షుడు రజాక్, శోభన్‌బాబు, దొంగర శ్రీనివాస్ తదితర టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గుంతలమయంగా మారిన పాతబస్టాండ్

- ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు
- ప్రభుత్వాలు మారిన బాగుడని పాతబస్టాండ్
- పట్టించుకోని పాలకులు, ఆర్టీసీ అధికారులు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్ర మైన పాతబస్టాండ్‌లోని రహదారి గుంతలమయంగా మారి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. నియోజకవర్గ కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు పాతబస్టాండ్‌కు వచ్చి వందలా మంది ఆర్టీసీ బస్సులలో ప్రయాణాలు సాగిస్తున్నారు.

మిగతా 3లో

# సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలి

## కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

## సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల చట్టాలను నిర్వీరం చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని వాటిని తిప్పి కొట్టాలని కోరారు. కేంద్రం తీసుకువచ్చే కొత్త చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం అమలు చేసే పాత చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఐక్యనుండి హక్కులు సాధించుకోవాలన్నారు. అనంతరం ఇటీవల గాయాల పాలైన అంకెపాక జానయ్యకు యూనియన్ తరపున 15వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, యూనియన్ నాయకులు బి ఎం నాయుడు, మాజీ అధ్యక్షులు మంద రాజు, గోవర్ధన్ రెడ్డి, నసీర్, బుచ్చిబాబు, వెంకన్న, శ్రీకాంత్ రెడ్డి, కనకమ్మ శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - డిప్యూటీ డీ.ఎం.హెచ్.ఓ.జయమనోహరి



మునగాల, మేజర్‌న్యూస్ : ప్రాథమికఆరోగ్యకేంద్రం రేపాల పరిధిలోని నారాయణ గూడెం గ్రామంని సోమవారం పరిశీలించిన డిప్యూటీ డీ.ఎం.హెచ్.ఓ.జయ మనోహరి, భారీవర్షాల కారణంగా వైద్య సిబ్బంది ముందస్తుగా జ్వర పీడీతులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఒక్కరికి డెంగ్యూ జ్వరం వచ్చినదని, తెలిపారు. డిప్యూటీ డీ.ఎం. హెచ్.ఓ.జయమనోహరి జ్యర పీడుతుల గృహాలను సందర్శించి జాగ్రత్తలు చెప్పారు. జయ మనోహరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటిపరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పూలకుండీలు, డ్రమ్ములు, టైర్లు, కొబ్బరి బొండాలు, చెత్తను తొలగించాలి. గాబులలో నీటి నిల్వలు లేకుండా శుభ్రపరచుకొని దోమల వ్యాప్తిని నీవారించాలని తెలిపారు. దోమ తెరలువాడాలి. సాయంత్రం 6గంటలకు దోమలు ఇంట్లోకి రాకుండా తలుపులు కిటికీలు వేసుకోవాలి అని తెలిపారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, బోధకాలువ్యాధుల, నుండి విముక్తి పొందాలనీ తెలియజేశారు. వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని, జ్వరపీడితులను పరామర్శించి జాగ్రత్తలు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ వైష్ణవి, సూపర్‌వైజర్ జయమ్మ హెల్త్ అసిస్టెంట్ లింగయ్య సుచరిత, పావని మరియు ఆశలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికలు జరగక,ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. చిట్యాల మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీ మెంబర్లు లేకపోవడం వలన స్పెషల్ ఆఫీసర్ల పాలనలో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం, పేదలు ఎదురుచూస్తున్నారని, పిలాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి,ఉదయ సముద్రం వంటి సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం పనులు పూర్తి చేసి, వివిధ గ్రామాల లోని చెరువులు, కుంటలు నీటి తో నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు గుంటలు పడి ప్రజల రవాణా వ్యవస్థ దెబ్బ తిన్నందున రోడ్లకు తగిన నిధులు కేటాయించాలని కోరారు.చాలా ఇండ్ల మీది నుండి 11కే వి కరెంటు వైర్లు పోయి ప్రమాదకరంగా ఉన్నాయని, వాటిని వెంటనే మార్చాలని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేయాలని అన్నారు. ప్రజల మౌళిక సదుపాయాలు కల్పించక పోతే, భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,మల్లం మహేష్,జిట్ట సరోజ, మండల పార్టీ నాయకులు అరూరి శ్రీను, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, పంది నరేష్, ఐతరాజు యాదయ్య, మెట్టు నర్సింహా, కోనేటి రాములు, కందగట్ల గణేష్, లడే రాములు, కల్లూరి కుమార స్వామి,జిట్ట స్వామి, గుడిసె లక్ష్మినారాయణ, అక్కెనపల్లి నాగయ్య, పాలమాకుల అర్జున్, వడ్డేపల్లి ఎల్లయ్య పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించాలని బీఆర్ఎస్ నాయకులు నిరసన

రాజపేట, మేజర్‌న్యూస్ : రైతులకు యూరియా తక్షణమే అందించాలని బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సోమవారం పీఏసీఎస్ రైతు సేవ భవనం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ.. రైతు సమస్యలు పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. యూరియా కోసం రైతులు రోజుల తరబడి క్యూ లైన్ లో ఉండాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రైతులకు ఎరువులు అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత పది సంవత్సరాలలో తన ముందు చూపుతో రైతుల ఎరువులకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు అన్ని కష్టాలు మొదలయ్యాయని అన్నారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని, ప్రభుత్వం రైతుకు సరిపడే ఎరువులను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఉపేందర్,సర్పంచ్ ల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి,నాగిర్తి గోపాల్ రెడ్డి, స్వరూప రామచంద్ర రెడ్డి, బొంగోని ఉప్పలయ్య, రామిడి మోహన్ రెడ్డి, రాజు రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## డాక్టర్ ప్రవీణ్ కుమార్



రాజపేట, మేజర్‌న్యూస్ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజపేట మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు.సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. ఈగలు, దోమల కారణంగా మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగీ వంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయని అన్నారు. గ్రామాల్లో ఫీవర్ సర్వే, లార్వా సర్వేను ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికి తిరిగి నిర్వహిస్తున్నారని, వ్యాధుల బారిన పడిన వారిని గుర్తించి తగిన చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని,కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎవరైనా వ్యాధుల బారిన పడితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స చేయించుకోవాలని, కావలసిన అన్ని రకాల పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

# యూరియా సరఫరాలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యంగా చెందిందని మాజీ ఉపసర్పంచ్ కర్ణం నరసయ్య సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పిఏసిఎస్ సొసైటీల్లో యూరియా కోసం రైతులు బారులు తీరున్నారని అన్నారు. వ్యవసాయ అధికారులు యూరియాపై అవగాహన కల్పించడంలో పూర్తి విఫలమయ్యారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులు ఇబ్బంది పడకుండా సత్వర చర్యలు తీసుకుని యుద్ధ ప్రాతిపదికన యూరియాను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# చండూరు ఉన్నత పాఠశాలకు కుర్చీల బహుకరణ

చండూర్, మేజర్‌న్యూస్ : 1975 - 76 పూర్వ విద్యార్థులు చండూరు ఉన్నత పాఠశాలకి 20 వేలు విలువ చేసే 40 కుర్చీలు శనివారం ప్రధానోపాధ్యాయులు ఏ.కోటేశ్వర్ రెడ్డికి అందజేశారు. పాఠశాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలకు, సభలు, సమావేశాలకు ఈ కుర్చీలు ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఐటిపాముల శ్యామసుందర్, చెరుపల్లి రమేష్, డాక్టర్ బొమ్మగాని ఆంజనేయులు, మైత్రి టైలర్స్ ప్రభాకర్, చెరుపల్లి కృష్ణయ్య, మహమూద్ టీచర్ పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు రాపోలు యాదగిరి,కె. శ్రీనివాస్ తదితరులకు అందజేసి, ఇకముందు పాఠశాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. పూర్వ విద్యార్థులకు పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

## – బూర్గు కృష్ణ రెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః చౌటుప్పల మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు అధ్యక్షతన చౌటుప్పల తహశీల్దార్ కార్యలయం ఎదుట సోమవారం మహధర్న నిర్వహించారు. ఈ ధర్నకు ముఖ్య అతిధిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణ రెడ్డి, పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు భాజపా, కాంగ్రెస్ పార్టీలు పలు హమీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఓడ దాటేదాక ఓడ మల్లయ్య ఓడ దాటిన తరువాత బోడ మల్లయ్య అనే విధంగా అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించక ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి అని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక అధికారుల పాలన, పాలకుల మొద్దు నిద్రవల్ల సాగు, త్రాగు నీరు, విద్యా, వైద్యం, విషపూరితమైన కాలుష్యం, భూ సమస్యలు, రహదారులు ,మురికి కాలువలు, సిసి రోడ్లు, పింఛన్లు, ఆహర భద్రత కార్డులు, ఇండ్ల స్థలాలు, మరుగు దొడ్ల నిర్మాణం, గృహ జ్యోతి ,మహలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పలు సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు లబ్ది చెందక ఇబ్బందికి గురవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కమిటి సభ్యులు ఎండి పాష మాట్లాడుతూ.. గ్రామల్లో మౌలిక సదుపాయాలు కలిపించలేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సేవలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అనంతరం సిపిఎం పార్టీ పురపాలక కమిటి కార్యదర్శి గౌశిక కరుణాకర్, మాట్లాడుతూ.. చౌటుప్పల్ 100 పడుకల ఆసుపత్రిని నిర్మాణం పూర్తి చేసి వైద్య సేవలు అందించాలని అన్నారు. పట్టణంలోని సర్వీస్ రోడ్డులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కమిటి సభ్యులు రాగిరి కిష్టయ్య మాట్లాడుతూ.. చౌటుప్పలకి గోదావరి, కృష్ణ జలాలను అందించాలని డిమాండ్ చేశారు. భూ భారతి లో రైతుల సమస్యలను పరిష్కరించి పట్ట పాసు పుస్తకాలను ఇవ్వలని కోరారు. డివైఎఫ్ఐ పల్లే మధుకృష్ణ మాట్లాడుతూ స్థానిక పరిశ్రమలల్లో అర్హులైన వారందరికి ఉద్యోగాలు ఇవ్వలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహశీల్దార్ వీరాబాయ్‌కి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు అవ్వారి రామేశ్వరి, ఆదిమూలం నందీశ్వర్, చింతల సుధర్శన్, తడక మోహన్, బత్తుల దాసు, చిరుక సంజీవ రెడ్డి, పొట్ట శ్రీను, భోజ యాదయ్య, బాలరాజు, సప్పిడి శ్రీనివాస రెడ్డి, ధర్మారెడ్డి, మల్లేష్, ఆనంద్, ధర్మయ్య, శివ, పుల్లయ్య, వెంకటేష్ ,శ్రీశైలం, శ్రీనివాసస్ రెడ్డి పాల్గొన్నారు.

# నియోజకవర్గ సాధనకై సంతకాల సేకరణ




రామన్నపేట, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలో రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ సాధన కోసం సంతకా సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షులు పోతరాజు శంకరయ్య, అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్యలు మాట్లాడుతూ మండల ప్రజానీకం, విద్యార్థులు, యువతీయువకులు, రైతులు, మహిళలు సంతకాల సేకరణలో పాల్గొన్నారని, ప్రతి ఒక్కరికి నియోజకవర్గం సాధించుకోవాలనే తపన ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మొఘలయ్య, మధుకర్‌రెడ్డి, రవి, యాదయ్య, కృష్ణ, అశోక్, వెంకటేశ్వరచారి, సత్తయ్య, లక్ష్మణ్, శివప్రసాద్, యాదగిరి, శంకర్, మాధవ్‌రెడ్డి, శంకరయ్య, రవీందర్, నరసింహాచారి, ఇమామ్, మల్లేష్, భిక్షం,నర్సింహ్మ పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్




పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం 18 వేల రూపాయల వేతనం అందించాలని డిమాండ్ చేస్తే అక్రమ అరెస్టులు చేస్తారా? అని పలు గ్రామాల ఆశా వర్కర్లు ప్రభుత్వంపై విరుచుకు పడుతున్నారు. సోమవారం చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పెన్ పహాడ్ లో ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం నాయకురాలు నకిరేకంటి కవిత మాట్లాడుతూ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఆశా వర్కర్లకు 18వేల వేతనం అందిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చినారని ప్రభుత్వం 18 వేల వేతనం అందించాలని ఆమె అన్నారు. అక్రమ అరెస్టులతో ప్రభుత్వాన్ని ఎక్కువ రోజులు నడప లేరని ఆమె ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ వెంటనే అమలు చెయ్యకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు హైదరాబాద్ వెళ్తున్న తమను పోలీస్ స్టేషన్లో నిర్బంధంలో ఉంచడం సమంజసం కాదన్నారు. నిరసన ప్రజాస్వామ్య హక్కు అన్నారు. హక్కులను కాలరాసే హక్కు ఎవరికీ లేదన్నారు. ఆశా వర్కర్లను ఎంత అణిచివేయాలని ప్రయత్నిస్తే అంత ఉవ్వెత్తున ఎగిసిపడతారన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారి లో లక్కపాక జ్యోతి, మాతంగి రజిత, మామిడి శ్రీలత, షేక్ జాంగిర్ బేగం, సిహెచ్ రమణ ,ఎన్ రేణుక, నాగమ్మ, టి ఇందిర, పద్మ, అలివేలు, మామిడి లక్ష్మి, శారద వివిధ గ్రామాల ఆశా వర్కర్లు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

***గరిడేపల్లి ః*** తమ సమస్యలు పరిష్కరించాలని ఆశా కార్యకర్తలు ఛల్లో అసెంబ్లీకి



వెళ్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా నాయకులు యాకూబ్ మాట్లాడుతూ శాంతియుతంగా సమస్యల పరిష్కారం కోసం ఆశా వర్కర్లను అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. అరెస్టు అయిన వారిలో ఆశావర్కర్లు ఉమా, బూబమ్మ, భవానీ, లక్ష్మీ, ఉపేంద్ర, అంజమ్మ, వెంకటమ్మ, స్వర్ణ పాల్గొన్నారు.

# నిడమనూరు మార్కెట్‌కు అగ్రికల్చర్ విద్యార్థులు

నిడమనూర్, మేజర్‌న్యూస్ : నిడమనూరు మార్కెట్ కార్యాలయానికి అగ్రికల్చర్ విద్యార్థులు సోమవారం హాజరయ్యారు. కంప సాగర్‌లోని కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లా పాలెం గ్రామంలో గల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు కార్యక్రమానికి హాజరయ్యారు. మార్కెట్ కార్యాలయాల్లో ధాన్యం అమ్మకాలు, కొనుగోళ్ళు అనే అంశం గురించి మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, కార్యదర్శి చందర్ రావులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వారి చదువులో భాగంగా మార్కెట్ కార్యాలయానికి హాజరైనట్లు తెలిపారు. మార్కెట్ కార్యాలయానికి హాజరవడంతో ధాన్యం అమ్మకాలు, కొనుగోళ్ల గురించి మాకున్నటువంటి సందేహాలు నివృత్త యాయని విద్యార్థు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ సత్యం కార్యదర్శి చంద్రావు లు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలేనే కాకుండా ఇలా నేరుగా మార్కెట్ కార్యాలయానికి హాజరై సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. రైతులకు మేలు చేసే విధంగా వారి ప్రతిభ మెరుగుపరుచుకోవాలన్నారు. విద్యార్థులు సిహెచ్ శివకృష్ణ, జి.శివశంకర్, బి.మణికర్ రెడ్డి రెడ్డి, బి.సత్యసాయిలు కార్యాలయానికి హాజరైనట్లు కార్యదర్శి చందర్ రావు తెలిపారు.



# గుంతలమయంగా మారిన పాతబస్టాండ్

(మొదటిపేజీ తరువాయి)

***ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు***

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో పాతబస్టాండ్‌లోని రహదారి గుంతలమయంగా, బురదమయంగా మారడంతో ప్రయాణికులు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు. ఒక్కొసారి ప్రయాణికులు ఆర్టీసీ బస్సులు ఎక్కేందుకు కూడా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది.

***ప్రభుత్వాలు మారిన మారని పాతబస్టాండ్***

దశాబ్ధాల నుండి పాలక ప్రభుత్వాలు మారుతున్నప్పటికి పాత బస్టాండ్‌ను మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు.వర్షాకాలం వస్తే పాతబస్టాండ్ గుంతమయంగా, ఎండాకాలంలో అయితే ధుమ్ముతో ప్రయాణికులు, పాతబస్టాండ్‌లో ఉన్న దుకాణాదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.

***పట్టించుకోని పాలకులు,ఆర్టీసీ అధికారులు***

నియోజకవర్గ కేంద్రమైన పాతబస్టాండ్‌లోని ప్రయాణీకులకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై,ఆర్టీసీ అధికారులపై ఉన్నప్పటికి దానిపై దృష్టి పెట్టడం లేదు.పాతబస్టాండ్ గుంతమయంగా మారి ప్రయాణికులకు ఇబ్బంది పడుతున్నా పాలకులు, ఆర్టీసీ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఇప్పటికైన సంబంధిత ఆర్టీసీ అధికారులు గుంతల పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



***తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టాలి***
***– సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్***

పాతబస్టాండ్ ఆవరణలో గుంత మయంగా మారిన రహదారికి ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలి.

# పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకే కళ్యాణ లక్ష్మీ

## – ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారిక క్యాంపు కార్యాలయంలో మండలంలోని 18 గ్రామాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు అధికారులతో కలిసి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొనేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా అర్హులైన వారందరికీ ఇస్తుందన్నారు. దీంతో ఈ పథకం అనేక కుటుంబాలకు వరంలా మారిందన్నారు. ఇప్పటివరకు మండలంలో వేలాది మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందారనీ తెలిపారు. వధువుల భవిష్యత్తు బాగుపడేలా, తల్లిదండ్రుల భారం తగ్గేలా ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, ఓబిసి కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్, తాజా మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, ఇంచార్జ్ తహశీల్దార్ నరేష్, చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, సర్పంచుల ఫోరం తాజా మాజీ అధ్యక్షుడు మిరియాల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, సీనియర్ నాయకులు మేకల రామస్వామి, మాజీ సర్పంచ్‌లు జాల వెంకన్న, మాధగొని రాజేష్ గౌడ్, పాలకూరి యాదయ్య, చీమల రాజు యాదవ్, ఆవుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణేష్ ఉత్సవాలు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్–సాత్విక దంపతులు కూతురు క్రీంకారతో కలిసి నల్లగొండ జిల్లా ఖుదబక్షపల్లి గ్రామంలో నవయుగ యూత్ ఆధ్వర్యంలో జరుగు తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.. గత మూడు సంవత్సరాలు గణేష్ విగ్రహాన్ని యూత్ సభ్యులకు అంద జేస్తున్న ఉద్యమ నేత సంజయ్ దాస్ గౌడ్ – సాత్విక దంపతులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పందుల పండు గౌడ్,పాలకూర యాదయ్య, పల్లె మహేందర్, అయితగోని జంగయ్య, పాలకూర వెంకటేష్, మాధగోని స్వామి, సిరాగోని వెంకటేష్, బుర్రకళ లింగం, పాలకూర నవీన్, ఎరజాల జాగనాథ్, బోయపల్లి మహేష్, గోల్కొండ శివ, కారింగు రమేష్,ఎరజాల గోపాలకృష్ణ, బుచ్చల మహేందర్, పందుల నవీన్, గోల్కొండ సాయి, పందుల ప్రవీణ్, గోల్కొండ ప్రవీణ్, పందుల బన్నీ,కారింగు మహేష్ పాల్గొన్నారు.

**అర్వపల్లి :** అర్వపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గణనాధులకు ఆరవ



రోజు ఘనంగా పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల లో వినాయకుల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అర్వపల్లి మండల పరిధిలోని ఏడవ వార్డులో పండుగ మల్లయ్య యాదమ్మలు గణనాధునికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని కులాల మతాల వారు కలిసిమెలిసి పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ పులిచెర్ల ప్రభు, ఎల్లంల శ్రీకాంత్, అఖిల్, అజయ్, గిరి, శివ, కళ్యాణ్, సందీప్ పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని విద్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో



ప్రతిష్టించిన వినాయకుడి సన్నిధిలొ మహిళలచే వేదపండితులు గట్టోజు బ్రహ్మాచార్య సమక్షంలో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలంతా సమిష్టిగా పండుగలు జరుపుకోవడం చేత ఆధ్యమికత భావన ఐక్యత ఉంటుందన్నారు. కార్యక్రమంలో రామనర్సమ్మ, అజిత, నీరజ, మమత, నిర్మల, లక్ష్మి, పద్మ, సుజాత, ప్రేమలత, అమృత, నవనీత, దివ్వ, శశికళ, వాణి, ఝాన్సి తదితరులు పాల్గొన్నారు.

**గుర్రంపోడ్ :** గుర్రంపోడ్ మండలం చామలేడు గ్రామంలో శ్రీ శ్రీ ఉమామహేశ్వర ఆలయ ప్రాంగణంలో గణేష నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశు డి వద్ద నిత్యం ప్రత్యేక పూజలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం గత సంవత్సరం లడ్డు దక్కించుకున్న ముడుసు అంజయ్య–సైదమ్మ దంపతులకు ఘనంగా గ్రామస్తులు సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామస్తులు పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.



**పెన్‌పహాడ్ :** పెన్‌పహాడ్ మండలంలో వివిధ గ్రామాలలో గణేష్‌ని నవరాత్రి



ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి, మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామములో సోమవారం పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావు ధర్మపత్ని ధనలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పత్రిక మిత్రులందరికీ, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు ఆ వినాయకుని ఆశీర్వాదాలు కలిగి అష్టైశ్వర్యాలు ధన ధాన్యము కలిగి సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో వేద పండితులు అంకిత్ పాండే, చెరుకుపల్లి సావిత్రమ్మ, మారం జ్యోతి, అశోక్ నగర్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వరనగర్‌లోని స్థానిక రామలిం



గేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన గణపతికి ఉదయము ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరము వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో గణపతి హోమం చేశారు. ఈ హోమ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, శ్రీదేవి దంపతులు, ఊరే పద్మ, ఈశ్వరయ్య దంపతులు, కొండూరు పద్మ సుధాకర్ దంపతులు, బండారు ధనమ్మ సీతారాములు దంపతులు, బండారు యాదమ్మ నరసింహ దంపతులు, అదేవిధంగా పూజారి శ్రీకాంత్ శర్మ, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు. మధ్యాహ్నం వినాయకుడి నిమజ్జనం చేశారు. లడ్డు కలశం వేలం పాటలో గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు రాచమల్ల అశోక్ లడ్డు, కలశం (35,555) తీసుకున్నారు. వేలంపాట అనంతరము గణేశుని పురవీధుల గుండా సాగర్ హైహ్‌వే పై ఊరేగించుకుంటూ సాగర్‌కు నిమజ్జనానికి తీసుకెళ్లారు.

**చింతపల్లి :** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని కాంగ్రెస్ పార్టీ



దేవరకొండ నియోజకవర్గం యువ నాయకులు చిక్కొండ సాయిరాం అన్నారు. కురుమేడు ఎక్స్ రోడ్లో చిక్కొండ రాజ్యలక్ష్మి కుమారుడు సాయిరాం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం హెడ్ కానిస్టేబుల్ సైదయ్య, పోల అశోక్, గ్రామ పెద్దలు, పార్టీల నాయకులు ఉన్నారు.

**గౌడ సంఘం ఆధ్వర్యంలో**

చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు బి.లాలూ గౌడ్ దంపతులు వినాయకుడికి పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. కుటుంబ సభ్యులు, గౌడ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



# కాళేశ్వరం విచారణను సిబిఐకి ఇవ్వవద్దు

## నల్ల బ్యాడ్జీలతో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

## రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణంలో కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను తెలిపారు. అనంతరం నోముల భగత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ నడిపిస్తున్నారని, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఒకపక్క యూరియా కొరతతో రైతులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతుంటే మరోపక్క కాళేశ్వరం కమిషన్ పేరుతో కెసిఆర్ ను ఇబ్బంది పెట్టాలనె దురుద్దేశంతో సిబిఐకి అప్ప చెప్పడాన్ని తక్షణమే విరమించుకోకపోతే, బిఆర్ఎస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ గండమాల జానయ్య, అడ్వకేట్ సుందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, నల్లగొండ సుధాకర్, మాజీ డైరెక్టర్ సురభి రాంబాబు, యూత్ అధ్యక్షుడు సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగూడూర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ



విచారణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని బిఆర్ఎస్ అడ్డగూడూరు మండల నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రాంతీయ పార్టీలను అణగదొక్కడానికే ఈ చర్యలు చేపడుతున్నారని వారు ఆరోపించారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అడ్డగూడూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి హైస్కూల్ వరకు అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మహేందర్‌నాథ్‌లు మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ అబద్దాలు ప్రచారం చేసిన రేవంత్ సర్కార్ ప్రజలకు సాధించిన అభివృద్ధి వివరాలు చెప్పలేక బిఆర్ఎస్ పార్టీపై కెసిఆర్‌పై అభియోగం మోపేందుకు సిబిఐ విచారణకు అప్పగించారని వారు విమర్శించారు. అసెంబ్లీలో పది మంది అడిగిన ప్రశ్నలకు హరీష్‌రావు సవివరంగా సమాధానం ఇచ్చినప్పటికి కావాలని కక్షపూరితంగా దృష్టితో విచారణకు సిబిఐకి అప్పగించిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దర్శనాల అంజయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిప్పలపల్లి మహేందర్‌నాథ్, పూలపల్లి జనార్ధన్‌రెడ్డి, పాశం విష్ణువర్ధన్‌రావు, పోగుల నర్సిరెడ్డి, కమ్మంపాటి పరమేష్, సత్యంగౌడ్, గజ్జెల్లి రవి, అయోధ్య, కృష్ణ, చిత్తలూరి నరేష్, మందుల కిరణ్, బాలరాజు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : కాళేశ్వరం పై వేసిన కమీషన్ రిపోర్టు మీద అసెంబ్లీలో జరిగిన చర్చలో ప్రతిపక్షాల గొంతునొక్కి కేటీఆర్ హరీష్ రావును మాట్లాడనివ్వకపోవటం పై అదేవిధముగా తెలంగాణ రాష్ట్రం సాధించిన కెసిఆర్ పై లేనిపోని అభాండం మోపి కాళేశ్వరం పై జరుగుతున్న కేసును సిబిఐకు అప్పజేప్పడంపై తీవ్రంగా ఖండించిన మిర్యాలగూడ బారాస శ్రేణులు. మిర్యాలగూడ టౌన్ రెడ్డి కాలనీ బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నిరసన కార్యక్రమమునకు పార్టీ అధిష్టం పిలుపునిచ్చింది. దీనికి గాను మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సూచన మేరకు. మాజీ ఎమ్మెల్యే మాజీ అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇట్టి నిరసనకు పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్.. కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు మార్మోగాయి. అనంతరం తిప్పన విజయసింహ రెడ్డి మాట్లాడుతూ 6 దశాబ్దాల కలను సాకారం చేసిన మాజీ ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ అధినేత కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, రాష్ట్ర అవతరణ అనంతరం 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి, తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారు.. కాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ పై అక్కసు వెళ్లగక్కుతూ ఇచ్చిన గ్యారెంటిలను అమలు చేయకుండా కాలం వెల్లదిస్తూ కాళేశ్వరం మీద లేని పోనీ పనికిమాలిన మాటలు ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమములో ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.మోసిన్ అలీ,ఎండి.యూసుఫ్, హతిరాం నాయక్,కుందూరు వీరకోటి రెడ్డి, ధనావత్ బాలాజీ నాయక్,ఎండి.షోయబ్,పద్మశెట్టి కోటేశ్వర రావు, ధీరావత్ రవి నాయక్,కుర్ర శ్రీను నాయక్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ లు, వార్డు ఇంచార్జ్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ చేసిన దుష్ప్రచారానికి



నిరసనగా సోమవారం పట్టణంలోని ప్రధాన కూడలిలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్,చిత్తలూరి సైదులు, రాపోలు నవీన్‌కుమార్, జీలకర్ర రామస్వామి, ఇనుపాల పిచ్చిరెడ్డి, మార్కండేయులు, ఇంజమూరి రాములు, మల్లిరెడ్డి రామిరెడ్డి, పల్లెపంగ నాగరాజు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పురపాలక, మండల క మిటీల



ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజల సమస్యలను గాలికోదిలేసి, కేవలం కాళేశ్వరం కమీషన్ల పేరిట కేసిఆర్‌ని ఇబ్బంది పెట్టడానికి రాజకీయ క క్ష్యతో వ్యవహిరుస్తు నేపథ్యంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నేతృత్వం పట్టణంలో లక్కారం నుండి వలిగొండ రోడ్డు వరకు తిరిగి బస్టాండ్ వరకు బైక్ ర్యాలి నిర్వహించి. ఆవరణంలో ధర్న కార్యర్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలొ మునుగొడు మాజీ ఎమ్మేల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.. ప్రజల సమస్యలు పరిష్కరించడం మానేసి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రాజకీయ ప్రతీకారానికి పరిమితమైపోయిందని ఆరొపించారు. రైతులు ఎరువుల కోసం, యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ఆరొపణలతో కేసిఆర్ ని ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పిసి ఘోష్ నివేధికను తరుమారు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ నిజాన్ని దాచిపెట్టాలని చూస్తుంద న్నారు. తెలంగాణ ప్రజలతో కలిసి ఈ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం మరింత ఉదృతం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ ఎస్ పట్టణ, మండల, అధ్యక్షులు, బోమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, గిర్కటి నిరంజన్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్, చింతల దామోదర్ రడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, బిఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు తూర్పునూరి నర్సింహ, గట్టుప్పల్ మాజీ జడ్‌పిటిసి కర్నాటి వెంకటేష్, నారాయణపురం బిఆర్ఎస్ అధ్యక్షులు నర్రి నర్సింహ, సుర్వి యాదయ్య, హతహర్ పాష, నలపరాజు రమేష్,, అందోజు శంకరాచారి, మునుకుంట్ల సత్యనారయణ, బండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

### రహదారి పై

# గుంతలను పూడ్చిన పెన్‌పహాడ్ పోలీసులు

## శభాష్ పోలీస్ అంటున్న వాహనదారులు





పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మాచారం గ్రామం వద్ద గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నాయి. గుంతల కారణంగా రోడ్డుపై వాహనదారులు పడుతున్న ఇబ్బందులను పెన్ పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ గమనించారు. మనకు ఎందుకులే అని అనుకోకుండా తన స్వంత ఖర్చులతో వర్షాలకు దెబ్బతిని గుంతల మయంగా మారిన రోడ్లపై టిప్పర్ల సహాయంతో గుంతలను పూడ్చివేస్తూ.. వాహన చోదకులతో శభాష్ పోలీస్ అనిపించుకున్నాడు. మాసారం నుండి ధూపహాడ్ మధ్యలో రహదారిపై గుంతలు వాహనదారులకు ఎంతో ఇబ్బందిగా మారాయి. దీంతో ఎస్సై చొరవ తీసుకొని డస్ట్ కంకరను కలిపి గుంతలను చదును చేయించారు. వాహనదారులు ఎస్ఐ గోపికృష్ణ చేస్తున్న పనితీరును గమనించి ప్రశంసల జల్లులు కురిపించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రవీణ్, రవి నాయక్ ఉన్నారు.

### ప్రజా సమస్యలను పరిష్కరించాలని

# ఎంపీడీవోకు వినతి పత్రం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి, వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో గంగుల యుగేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం మాట్లాడుతూ గత నెల రోజులుగా సిపిఎం ఇంటింటి సర్వేలో భాగంగా గ్రామాలలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని ప్రధానంగా గ్రామాలలో మురికి కాల్వలు, సీసీ రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు కూడా అధికారులు తీసుకోకపోవడంతో గ్రామాలలో ఎంతో మంది పేద ప్రజలు అనారోగ్యాలకు గురై హాస్పటల్ బారినపడి అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. గతంలో సంవత్సరాల తరబడి బస్సు ప్రయాణం సాగిన గ్రామాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు గ్రామ ప్రజలు ఇబ్బందుల గురవుతున్నారని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపి బస్సు ప్రయాణం నిలిచిపోయిన గ్రామాలకు తిరిగి బస్సు సేవలను కొనసాగించాలని విన్నవించారు.ప్రజా సమస్యలను విస్మరించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, యాస రాణి శ్రీను, కట్ట లింగస్వామి, వంటెపాక రమేష్, పగిళ్ల సైదులు, జీడిమడ్ల సైదులు తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ సిద్ధం

## రాష్ట్ర కార్యదర్శి డా॥ జాడి రాజు



హాలియా, మేజర్‌న్యూస్ : సోమవారం బిఎస్పీ రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు నాగార్జునసాగర్ నియోజకవర్గ సమీక్ష సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు రావులపాటి రవిశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జాడి రాజు హాజరై మహనీయుల చిత్రపటానికి పూలమాల వేసి స్థానిక ఎన్నికలో బహుజన సమాజ్ పార్టీ అన్ని స్థానలో పోటీకి సిద్ధంగా ఉండాలని తెలియజేస్తూ, బహుజనులకి బిఎస్పీ ద్వారా మాత్రమే విముక్తి జరుగుతుంది. కావున బహుజనులు అందరు పార్టీలోకి రావాలని ఆహ్వానించడం జరిగింది. తదనంతరం డా,, జాడి రాజు రాష్ట్ర కార్యదర్శిగా ఎనికైన సందర్భంగా నాగార్జున సాగర్ నియోజకవర్గ కమిటి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జీలు శేఖర్, సోయల్ నియోజకవర్గ అధ్యక్షులు శివ, సైదులు, కిరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించిన ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఆహ్లాదమైన వాతావరణంలో స్వామివారినీ దర్శించి తరించడం ఇక్కడ ఉన్న శిల్పకళ మొత్తం చాలా సౌందర్యవంతంగా అందంగా కళాకారులు తీర్చిదిద్దారు వారికి ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్సీ శ్రీనివాస్ యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణం ప్రతిష్టాపన అంతా ఎప్పటికీ చరిత్రలో గుర్తు ఉంటుందని అన్నారు పూజా కార్యక్రమంలో ప్రజలు అందరూ ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వేధిగాలని స్వామివారిని కోరుకున్నామని తెలిపారు. దర్శనం అనంతరం వేద మండపంలో, వేద పండితులు, వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా ఆలయ అధికారులు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం దువ్వాడ శ్రీనివాస్ శ్రీ స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణకు రూ.25,000/- విరాళము అందజేశారు. వీరి వెంట శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్న ఆరేళ్ల సైదులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన రావిరాల శ్రీను గత కొన్నాళ్లుగా అనారోగ్య కారణాలతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మునుగోడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు సోమవారం రావిరాల శ్రీను పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతుగా రూ. 5000/- రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు. మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో ఆపదలో ఉన్న నిరుపేదలకు తన వంతుగా ఆర్థిక సహాయం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డిమల్ల యాదగిరి, మిరియాల సత్తయ్య, రావిరాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల యూనియన్ ఎన్నిక

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల పంచాయతీ కార్యదర్శిల యూనియన్ ఎన్నికను సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యదర్శుల మండల అధ్యక్షునిగా మారగోని సాయి కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అల్తాఫ్, ఉపాధ్యక్షురాలు పరిష శైలజ, కిష్టపాటి సందీప్ రెడ్డి, కోశాధికారిగా దన్సీరామ్ కొండయ్య ,గౌరవ అధ్యక్షులుగా బొల్లారం నరసింహ, సంయుక్త కార్యదర్శి ముకర్ల వెంకటేష్ ,అజ్మీర సురేష్, సలహాదారులుగా కొమ్మిరి శెట్టి బాలరాజు, కూరెల్ల నాగరాజు లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన యూనియన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీ ఓ దంతూరి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు



నిడమనూర్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని పేద ప్రజలకు ఇందిర ఇండ్లు మంజూరు చేయడంలో కాంగ్రెస్ పార్టీ నిష్పక్షపాతంగా పనిచేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు ఎడవెల్లి వల్లభ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని వల్లబాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గుపోసి లబ్ధిదారులు నన్నేబోయినా వీరమ్మ, దేవులపల్లి అనురాధ, యశోద, బచ్చలకూర పద్మలకు మంజూరు పత్రాలను వల్లబ్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, శివ మారయ్య కొండా శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులకు అడ్డాగా మండల విద్యాశాఖ కార్యాలయం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయ ఆవరణ మందుబాబులకు అడ్డాగా మారింది. కార్యాలయానికి రక్షణ గోడ లేకపోవడంతో మందు బాబులు యథేచ్ఛగా రాత్రి వేళల్లో, సెలవుదినాల్లో తమ ఆవాసంగా ఏర్పాటు చేసుకుని తాగిన బాటిళ్లతో తెచ్చుకున్న తినుబండరాలను చిందరవందరగా చేసి వెళ్తూ వస్తున్నారు. ఈ నెల 31న ఆదివారం కావడంతో మందుబాబుల అడ్డాగా మారిపోయింది. ఈ కార్యాలయానికి అనుకుని పోలీస్ క్వార్టర్స్ కూత వేటు దూరంలో పోలీస్టేషన్ ఉన్న మందుబాబులు డొంట్‌కేర్ అన్నట్లుగా వ్యవహరిస్తూ వస్తున్నారు. సోమవారం ఉదయం కార్యాలయం తెరిచేందుకు వచ్చిన సిబ్బంది తరచూ ఇలా ఉండటంతో మండల ఎంఈవో పోలీస్ అధికారికి ఫిర్యాదు చేశారు.ప్రభుత్వం మందు బాబుల కోసం నిర్ణీత స్థలాలు ఏర్పాటు చేసినప్పటికి ఇదే అదునుగా ఎక్కడపడితే అక్కడ ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు ఇతర ప్రైవేట్ ప్రాంతాలీలో ఇలాంటి తంతు నడపకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## సూర్యాపేట జిల్లాలో జర్నలిస్టు భవనాలు నిర్మించాలి

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా నాలుగు నియోజక వర్గాల్లో అన్ని సౌకర్యాలతో కూడిన ప్రెస్‌క్లబ్ భవనాలను నిర్మించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు నిలువ నీడలేక నానా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తమతో సేవలు చేయించుకుంటున్నారు తప్ప తమ సమస్యలను పరిష్కరించటంలో ముందుకు రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ త్వరలోనే తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ దూపాటి శ్యాంబాబు, జిల్లా అధ్యక్షులు గుంటి శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన అక్రిడేషన్ల జారీ ప్రక్రియ వెంటనే చేపట్టాలని కోరారు. ఇండ్లులేని జర్నలిస్టులను గుర్తించి ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మహమ్మద్ గౌస్, కొరివి సతీష్ యాదవ్, బరిగల విజయ్‌కుమార్, దుస్సా చంద్రశేఖర్, దేశగాని వెంకట్‌గౌడ్, మాలోతు శంకర్ నాయక్, కొమ్మగాని సైదులు గౌడ్, బచ్చలకూరి వెంకన్న, చందుపట్ల శ్రీకాంత్, కొండ రవి, జెర్రిపోతుల బిక్షం, తిరుపతి శ్రీనివాస్, వీరబాబు, ఇరుగు ఏకస్వామి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పెయింటింగ్ వర్కర్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

### – ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పెయింటింగ్ వర్కర్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ఏఐటి యూసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక ఏఐటీయూసి కార్యాలయంలో జరిగిన పెయింటింగ్ వర్కర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ,గృహాలకు 200 ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల నుండి సానుకూల అభిప్రాయం వస్తున్నదన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, ధనుంజయనాయుడు, జెట్టి ప్రసాద్, తమ్మిశెట్టి రవి, తురక అంజయ్య, జక్కుల రమణ, రమేష్, విజయ్, రాము, కర్ణ శ్రీను,వెంకటేశ్వర్లు, కుమార్, తిరుమలేష్ పాల్గొన్నారు.

## మహాధర్నాకు తరలివెళ్లిన పిఆర్టీయూ టిఎస్ నాయకులు

మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ : సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం హైదారబాద్‌లోని ఇందిరిపార్కు వద్ద పిఆర్టీయూ టిఎస్ ఆధ్వర్యంలో ధర్నాకు మండల కేంద్రం నుండి పీఆర్టీయూటిఎస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు పీఆర్టీయూ సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ చేరిన ఉద్యోగ స్తులకు పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులకు భద్రత లేని నూతన పెన్షన్ అమలు చేస్తున్న ప్రభుత్వాలు వెంటనే కంట్రిబ్యూటరీ పెన్షన్ ( సిపిఎస్) రద్దుఏ చేసి పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాగా పిఆర్టీయూ టిఎస్ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.కార్యక్రమంలో పిఆర్టీయూటిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగెండ్ల నరసింహా రెడ్డి, ఆకుల కోటేశ్వరరావు, సంఘ మాజీ రాష్ట్ర బాధ్యులు పొనగండ్ల భాస్కర్‌రెడ్డి, సంఘ బాధ్యులు వేనేపల్లి నరసింహారావు,రవికుమార్, మోహన్ రెడ్డి, అశోక్‌రెడ్డి, బాలరాజు,నాగరాజు, కొమ్ము శ్రీను, జయంత్, సురేంద్రబాబు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు బిజెపి నాయకుల ధర్నా

రామన్నపేట,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో యూరియా కొరత దృష్ట్యా బిజెపి నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా బిజెపీ సీనియర్ నాయకులు, పిఏసిఎస్ డైరక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరచారి మాట్లాడుతూ రైతులకు యూరియా సరఫరా చేయడంలో నిర్లక్ష్యం చేయడం వలన యూరియా కొరత నెలకొందన్నారు.ఇదే అదునుగా భావించి కొంతమంది వ్యాపారస్తులు యూరియాను అధిక రేట్లకు విక్రయిస్తుండటంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సరిపరా యూరియాను తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొఎమ్మయాదయ్య, భిక్షపతి, సుదర్శన్, రవి, లక్ష్మణ్, భాస్కర్,జంగయ్య,అంజయ్య, బీరప్ప, అంజయ్య, కృష్ణమాచారి, సుధాకర్, రమేష్, హరిబాబు,ఉపేందర్,శ్రీధర్‌రె డ్డి, లింగస్వామి, శ్రీనివాస్, కిరణ్,నరేష్, సత్యనారాయణ, చంద్రగిరి,వెంకటేష్,హనుమంతరావు, నరేష్, వేణు, వెంకటరమణ, రాము,రవి, శివ, రాజు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలి

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : దేశ ప్రధాన మంత్రి మాతృమూర్తిని అవమానించిన రాహుల్‌గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలని బిజెపి పట్టణ అద్యక్షులు కొండా హరీష్‌గౌడ్ అన్నారు. సోమవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మోదీ తల్లి పట్ల రాహుల్‌గాంధీ చేసినటువ ంటి అవ మానకరమైన ఖండిస్తూ రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ కుటుంబాన్ని వారి మాతృమూర్తిని అవమానించే విధంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడం భారతీయ సంస్కృతికి విరుద్ధమన్నారు.దేశ ప్రజల గౌరవాన్ని దెబ్బతిసే విధంగా ప్రవర్తించే విధానాన్ని రాహుల్‌గాంధీ ఇకనైనా మార్చుకోవాలన్నారు. మోదీ తల్లికి బహిరంగ క్ష మాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ధేనుమకొండ రామరాజు, ఇంటి రవి, మేళ్లచెర్వు లక్ష్మణ్, గుండా గోపి, విజయ్, కంటు నాగరాజు, బల్వంత్‌సింగ్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ

### ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే

### గాంధీజీ ఫౌండేషన్ ఆశయం





చండూర్, మేజర్ న్యూస్ : రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం సోమవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 21వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా చండూరు తాసిల్దారు కె.చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ సమాజంలో పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఎవరికి సహాయం చేయాలని ఒక స్పష్టతతో 30 మంది సరియైన పేదలను ఎంపిక చేసుకొని వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. సమాజంలో చాలామందికి డబ్బులు ఉంటాయని, దానం చేసే గుణం చాలా తక్కువ మందికి ఉంటుందని, ఏదో ఒక నెల కాకుండా 21 నెలల నుండి ప్రతి నెల ఒకటవ తేదీన 30 మందికి నిత్యవసర సరుకులు పంచడం అభినందనీయమని అన్నారు. పనిచేయడానికి శక్తి లేకుండా కుమారులు, కూతుళ్లు లేని ఒంటరి మహిళలే ఎక్కువ ఉండడం గమనించానని, వీళ్ళందరికీ కోడి శ్రీనివాసులు పెద్ద కొడుకులా వ్యవహరిస్తున్నారని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మా ఫౌండేషన్ 21 నెలలుగా 6,00,000 రూపాయల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను, వేసవికాలంలో చలివేంద్రాన్ని, చనిపోయిన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని చేస్తూ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పులిపాటి రాధిక, శ్రీజన్, కందుల కృష్ణయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# పెండ్లి రోజున రక్తదాన శిబిరం

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా యువకులు రక్తదానంలో పాల్గొని రక్తదానం చేసి పలువురికి ప్రాణదాతలుగా వ్యవహరించడం అభినందనీయం అని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ చిట్టి పోలు యాదగిరి అన్నారు. సోమవారం హాలియాలోని వజ్ర తేజ రైస్ క్లస్టర్ ప్రవేట్ లిమిటెడ్ లో వారి తనయుడు యశ్వంత్ పెళ్లిరోజు సందర్భంగా నల్లగొండ రివర్ బ్లడ్ బ్యాంక్ వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు, అనంతరం మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సంవత్సరానికి మూడుసార్లు రక్తదానం చేయవచ్చని అనేకమంది రోడ్డు ప్రమాదాల ద్వారా మరి ఇతర కారణాల ద్వారా కావలసిన రక్తం అందుబాటులో లేక ప్రాణాలు వదులుతున్నారని అన్నారు. రైస్ మిల్లర్లు 103 మంది పాల్గొని పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మిల్లర్స్ కార్యదర్శి పే లపూడి బాలకృష్ణ, కుక్క డప్ రమేష్, చిట్టిపోలు హేమంత్, వెంకట్ రెడ్డి, కొత్త మాస్ ప్రసాద్, ప్రశాంత్, మహేష్, కొండల్, రాజేష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



# సత్యనారాయణ స్వామి దేవాలయంలో పవిత్రోత్సవాలు



నందికొండ, మేజర్‌న్యూస్ : నందికొండ మున్సిపాలిటీ, నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో మంగళవారం నుండి శుక్రవారం వరకు పవిత్రోత్సవాలను నిర్వహిస్తున్నట్లుగా ఆలయ ప్రధాన అర్చకులు రాధాకృష్ణమాచార్యులు తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా మంగళవారం మొదటి రోజు విష్వక్సేన పూజ, అఖండ స్థాపన, బుధవారం హెూమ నిర్వహణ, 360 రకాల నైవిద్యాలతో సమర్పణ, గురువారం పవిత్రాధివాసం, పవిత్రారోపణ శుక్రవారం పూర్ణాహుతి, లక్ష్మీ కల్యాణాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లుగా తెలిపారు. అర్చకుల, ధర్మకర్తల లోపములు, ఆరాధన, నైవేద్యముల లోప నివారణను పవిత్రం చేకూర్చే ఉత్సవమే పవిత్రోత్సవం అని వారు తెలిపారు. దేవాలయాలలో అరుదుగా నిర్వహించే ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలకి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సెప్టెంబర్ 9న చేయూత పెన్షన్ దారుల

# సన్నాహక సభను విజయవంతం చేయండి

### నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ

### - హాజరు కానున్న వికలాంగుల ఆత్మ బంధువు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



మునుగోడు, మేజర్‌న్యూస్ : సెప్టెంబర్ 9న చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభను విజయవంతం చేయండి అని మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ పిలుపు నిచ్చారు.సోమవారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో జరిగిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడినారు. సెప్టెంబర్ 9వ తేదీన మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో జరిగే చేయూత పెన్షన్ దారుల సన్నాక సభకు వికలాంగుల ఆత్మ బంధువు వృద్ధుల, వితంతువుల, ఒంటరి మహిళల పెద్ద దిక్కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారనీ తెలిపారు. వృద్ధుల వితంతువులకు 2000 పెన్షన్ 4000 పెంచాలని, వికలాంగులకు 4000 నుండి 6000కు పెంచాలని, నరాలు చచ్చుబడి కదలలేనటువంటి వికలాంగులకు 15 వేల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ దారులకు పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామం నుండి చేయూత పింఛన్ దారులు అయినటువంటి వృద్ధులను, వితంతువులను, వికలాంగులను,గీత కార్మికులను, చేనేత కార్మికులను, చైతన్యవంతులను చేసి సెప్టెంబర్ 9వ తారీఖున జరిగే సన్నాహక సభకు అధిక సంఖ్యలో తరలించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పందుల అంజయ్య మాదిగ,చండూరు మండల అధ్యక్షుడు ఆకారపు యేసు మాదిగ, మునుగోడు మండల విహెచ్పిఎస్ అధ్యక్షుడు తలారి సహదేవులు, మునుగోడు మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బ విజయ్ భాస్కర్ మాదిగ, మర్రిగూడ మండల విహెచ్పిఎస్ మండల కోశాధికారి బొంత దశరథ, ఆంజనేయులు, నాంపల్లి మండల ఉపాధ్యక్షుడు శివ మాదిగ మునుగోడు,పట్టణ అధ్యక్షుడు బోయపర్తి యాదయ్య మాదిగ,పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా





నిడమనూర్, మేజర్‌న్యూస్ : నిడమనూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు మహాధర్నా నిర్వహించారు. మండలంలోని గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని సీపీఎం ఆధ్వర్యంలో నిడమానూరు తాహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ మాట్లాడుతూ ఆగస్టు 15 నుండి 31 వరకు గ్రామాలలో స్థానిక సమస్యలపై సర్వేలు నిర్వహించామని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందని, ప్రత్యేక అధికారుల పాలనలో మురికి కాలు కూడా శుభ్రం చేయడానికి నిధులు లేవు అంటున్నారని, కొద్దిపాటి వర్షానికి వీధులన్ని బురద మయమై ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యర్థాలు దుర్వాసన దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలకు నిలయంగా మారాయన్నారు. డ్రైనేజీలు శుభ్రపరిచి అవసరమైన చోట కొత్త డ్రైనేజీలను ఏర్పాటు చేయాలని, విష జ్వరాలు బారిన ప్రజలు పడకుండా కాపాడాలని, గ్రామాలలో దోమల మందులు పిచికారి చేయాలని వారన్నారు. గ్రామాలలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని, ఇంటి స్థలాలు లేక సొంత ఇంటి కోసం అనేకమంది పేదలు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. గ్రామాలలో పేదల కోసం గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసి పంపిణీ చేయకుండా ఉన్న స్థలాలను వెంటనే లబ్ధిదారులకు అందించాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేసి, ప్రభుత్వం ప్రకటించిన విధంగా పెన్షన్లను 4000 రూ.లకు పెంచి పేద ప్రజలకు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలకు వెళ్లే అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని వాటికి వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజా రవాణా లను సౌకర్యవంతం చేయాలని, వర్షాలకు కొట్టుకుపోయిన బ్రిడ్జిలను యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కారం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, నల్లబోతు సోమయ్య మలికంటి చంద్రశేఖర్, కోదండ చరణ్ రాజు, కుంచెం శేఖర్, తోటపల్లి బాల నారాయణ, ముత్యాల కేశవులు, వెంపటి మహేష్, ఫాలోజు సుదర్శన్, పరిపూర్ణ చారి, షేక్ లాల్ మహ్మద్, రాం మల్లయ్య,కొండేటి వెంకటయ్య, ఇరుగంటి శ్రీను, ఇంజమూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర కులస్తులకు అన్ని రంగాలలో అవకాశం కల్పించాలి

### పల్లెపహాడ్ కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : కుమ్మర కులాస్థలకు అన్ని రంగాలలో ప్రభుత్వం ఆకాశం కల్పించాలని, పల్లె పహాడ్ గ్రామ కుమ్మర సంఘం అధ్యక్షుడు జాకిర్లపురం బాలకృష్ణ అన్నారు. నూతన కమిటీ ఎన్నికల్లో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుమ్మర కులాస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో భాగస్వామ్యం చేయాలని ఉన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామ కుమ్మర సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జాగిల్లపురం రాజయ్య,యూత్ అధ్యక్షునిగా జాగిళ్ళపురం బాల కృష్ణలను ఎన్ని కోవడం జరిగిందని నమ్మకంగా సభ్యులు సహకరించి ఎన్నుకోవడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవరుప్పల ఐలయ్య, ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు, కోశాధికారి సత్యనారాయణ, ఆలేరు కన్వీనర్లు జివిలికపల్లి ఆంజనేయులు, దేవరుప్పల మల్లేష్, ప్రచార కార్యదర్శి కొండల్, గ్రామస్తులు ఇంద్రపాలకృష్ణ, జాగిలాపురం సత్తయ్య, శ్రీనివాస్, రాములు, మహేష్, భాస్కర్, వినయ్ పాల్గొన్నారు.



సూర్య



# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

## జేపీసీ చైర్మన్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగిల్ల మురళి

## ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన




నల్గొండ ప్రతినిధి, మేజర్న్యూస్ : పి.ఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగుల జేపీసీ చైర్మన్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగిల్ల మురళి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షన్, కార్మికులు ఐక్యంగా నల్ల దుస్తులు ధరించి కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం సి.పి.ఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని పేర్కొన్నారు. ఉద్యోగులు ఉద్యోగ జీవిత జీవితాంతరం భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ వాటాను గత ప్రభుత్వం నుండి జమ చేయకపోవడం దారుణం అన్నారు. ఉద్యోగులు సిపిఎస్ ద్వారా నష్టపోతున్నారని, ఉద్యోగులు పెండింగ్ బిల్లులను అందజేయాలని అన్నారు. హెల్త్ కార్డులను అమలు చేసి జీవో ఎమ్మెస్ నెంబర్317 బాధితులను న్యాయం చేయాలని తెలిపారు. అనంతరం హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి సిపిఎస్ కు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన మీటింగ్‌కు జిల్లా నుండి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి శేఖర్ రెడ్డి, జేఏసీ కో చైర్మన్ వెంకటేశ్వర్లు, రాజశేఖర్, తరాల పరమేష్, అలీమ్, వెంకులు, బిక్షమయ్య, జనార్దన్, సందీప్ రెడ్డి, చరిత రెడ్డి అలీం కృష్ణమూర్తి శ్రీశైలం, వెంకట్రాంరెడ్డి, చేకూరి నరసింహ చారి, రాంబాబు, ఆకునూరి లక్ష్మయ్య,వెంకట్ రెడ్డి, కత్తుల మనోజ్ ప్రదీప్, ప్రవీణ్, సైదులు, సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, లింగయ్య, నారాయణ స్వామి కాశీం మధు మల్లికార్జున్ స్వామి నేతా, నరేష్, రాజశేఖర్ రుణ దేవి, ధారావత్ సైదులు, రమ్య సుధా, ఏడుకొండలు, అజీమ్, శ్రీనివాస్, తదితర జేఏసి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ జిల్లా బ్యూరో

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం మొత్తం 99 ఫిర్యాదులు రాగా, అందులో జిల్లా అధికారులకు 30, రెవెన్యూ శాఖకు 69 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. వీధి కుక్కల సమస్య ఎక్కువగా ఉన్నందున వీధి కుక్కలపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఎంపీడీవోలు వెంటనే పంచాయతీ కార్యదర్శులతో ఈ విషయం పై సమావేశం నిర్వహించాల న్నారు. ప్రత్యేక అధికారులు హాస్టళ్లు, పాఠశాలలు తనిఖీ చేయాలని చెప్పారు. దర్తి ఆబా జనజాతీయ యోజన తదితర పథకాల కింద చేపట్టిన యూనిట్ల గ్రౌండింగ్ తదితర అంశాలను కలెక్టర్ సమీక్షించారు. ప్రత్యేక అధికారులు మండలాలను సందర్శించినప్పుడు ఏదైనా చిన్న చిన్న పనులు మంజూరు చేయవలసి వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామ రావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఆర్డీవోలు, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సౌజన్యంతో...

# 20 లక్షల రూపాయల టీబీ పరికరం ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో

నల్లగొండ జిల్లా పరిధిలో టీబీ వ్యాధి సోకిన వారికి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సౌజన్యంతో 20 లక్షల విలువచేసే టీవీ పరికరాన్ని అందజేశారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. అనేక మండలాల్లో టిబి వ్యాధితో బాధపడుతూ వారి ఆరోగ్యం పరిస్థితి తెలుసుకోలేక చివరి వరకు వారికి వచ్చిన వ్యాధి తెలియక వారికి వచ్చిన వ్యాధిలక్షణలు పరిశీలించుకోవడానికి ప్రభుత్వ ఉన్నత ఆరోగ్య కేంద్రాల్లో పరీక్ష పరికరాలు లేక చివరకు ప్రభుత్వ ల్యాబ్ ల యందు పరీక్షలు చేపించుకోగా వారికి టిబి వ్యాధితో ఇబ్బంది పడుతున్నారన్నారు. తెలిసి చాలా వ్యవధి తర్వాత వారికి వచ్చిన వ్యాధికి సంబంధించి మందులు తీసుకోకపోవడం వలన టిబి వ్యాధితో ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించడానికి నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు 20 లక్షల రూపాయలు విలువ చేసే టిబి వ్యాధిని గుర్తించడానికి కావలసిన పరికరాన్ని ఏర్పాటు చేసి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో టిబి వ్యాధి పరికరాన్ని అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ హరీష్, నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి నారాయణ, జనరల్ సెక్రెటరీ రేపాల భద్రాద్రి రాములు, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ వెంకటరమణ చౌదరి, ఉపాధ్యక్షుడు గంట సంతోష్ రెడ్డి, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్, నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మేనేజర్ చిత్తనూరి పవన్ కుమార్‌లు పాల్గొన్నారు.





# విద్యార్థి దశ చాలా కీలకమైంది

## కలెక్టర్ హనుమంతరావు





భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : విద్యార్థి దశ చాలా కీలకమైందని, ఇప్పుడు ఎంత కష్టపడితే అంత మంచి భవిష్యత్తు ఉంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ స్కూల్ ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్ అటెండన్స్ రిజిస్టర్ పరిశీలించారు.స్కూల్ లో ఎంత మంది టీచర్స్ విధులకు హాజరయ్యారని, ఎంతమంది విధులకు హాజరు అయ్యారని, ఎంత మంది హబ్సెంట్ అయ్యారు రిజిస్టర్‌ను పరిశీలించారు. పదవ తరగతిలో విద్యార్థుల సంఖ్య ఎంతమంది ఉన్నారని అని అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. భోజనం బాగుంటుందా, మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. గణితంలో విద్యార్థుల చేత లెక్కలు చేయించారు. విద్యార్థుల యొక్క సామర్థ్యాలను రాబట్టారు. రోజు విద్యార్థులకు గణితం లెక్కలు అర్థం అయ్యేలా చెప్పడంతో పాటు రోజు బోర్డ్ మీద లెక్కలు వేసి ప్రాక్టీస్ చేయిస్తున్న మ్యాథ్స్ టీచర్ యాదగిరిని సన్మానించారు. ఈ స్కూల్‌లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులు ఆడుకోవడానికి గ్రౌండ్ కూడా ఉందని, ప్రైవేట్ స్కూల్‌లో ఇలాంటి సౌకర్యాలు లేవన్నారు. కాబట్టి విద్యార్థులు కూడా మీ గ్రామంలో తోటి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ అయ్యేలా చూడాలని సూచించారు టీచర్లు కూడా గ్రామంలో పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పెరిగేలా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌: మున్సిపాలిటి పరిధిలో చేపడుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం సోమవారం 92వ రోజుకు చేరుకుంది. మున్సిపాలిటి పరిధిలో 3,11 వార్డులలో తడి,పొడి చెత్తపై , ఇంటిలో కంపోస్టు ఎరువు తయారీ విధానంపై గురించి మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి ఆయా వార్డుల ప్రజలకు అవగాహన కల్పించారు.వన మహోత్సవంలో భాగంగా ఆయా వార్డులలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో కార్యాలయ, వార్డు అధికారులు,కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

